ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 128 శనివారం 25 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 128 Saturday 25 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## ఆర్టీసీ జేఏసీ నేతలతో
# మంత్రుల బృందం భేటీ

- లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్
- డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతిపట్ల సంతాపం తెలిపిన మంత్రులు, జేఏసీ నేతల సంతాపం
- 29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు
- శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం, ఉద్యోగం ఇస్తామన్న పొన్నం



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 24 :**
తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ వికాస్‌రాజ్‌లు హాజరయ్యారు. డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై మంత్రులు ఆర్టీసీ జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. అనంతరం జేఏసీ నేతల డిమాండ్లపై చర్చిస్తున్నారు.సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.10 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించారు. శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యేవిధంగా ఆర్టీసీ జేఏసీ నేతలు చొరవ తీసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు. ఆపత్కాలంలో రాజకీయాలు చేయవద్దని విపక్షాలకు ఆయన సూచించారు.అంతకుముందు ఆర్టీసీ జేఏసీ నేతలు సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీతో భేటీ అయ్యి తమ డిమాండ్లను తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తరువాత మరోసారి భేటీ అయ్యారు. ఆ తరువాతే - మిగతా 2 లో

## బీఆర్ఎస్ పార్టీపై మరోసారి
# విమర్శలు గుప్పించిన కవిత



- బీఆర్ఎస్ పార్టీ పేరుతో పాటు ఆత్మను కూడా మార్చుకుందని విమర్శ
- మూల సిద్ధాంతం నుంచి తప్పుకుంటే పార్టీ మనుగడ సాగించలేదన్న కవిత
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయన్న కవిత

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 24 :**
తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పాతిక సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పుట్టిందని, కానీ గత కొన్నేళ్లుగా ఆ పార్టీ తన పేరుతో పాటు పనితీరును, పార్టీ ఆత్మను కూడా మార్చుకుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. - మిగతా 2 లో




## మంత్రులు, ఎమ్మెల్యేల
# జీతాల్లో కోత

- తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం కీలక నిర్ణయం
- రిటైర్డ్ ఉద్యోగులకు రూ.6,200 కోట్ల బకాయిల చెల్లింపునకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ భారం పడిందని మంత్రి పొంగులేటి విమర్శ
- మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50% కోత విధించే ప్రతిపాదనకు కేబినెట్ సుముఖత

## హుగ్లీ నదిలో ప్రధాని
## నరేంద్ర మోదీ పడవ ప్రయాణం




- పడవ నడిపేవారితో, మార్నింగ్ వాక్ చేసే వారితో ముచ్చటించిన మోదీ
- కెమెరా చేతబట్టి నది అందాలను క్లిక్‌మనిపించిన మోదీ
- బీజేపీని గెలిపిస్తే ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్న మోదీ

## ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. బీజేపీలోకి రాఘవ్ చద్దా


- బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించిన ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా
- మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!
- అరవింద్ కేజ్రీవాల్‌కు, ఆప్‌కు భారీ రాజకీయ ఎదురుదెబ్బ
- పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు
- రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం




## ఒప్పందం కుదరకపోతే దాడులే

- ఇరాన్‌కు ట్రంప్ గట్టి హెచ్చరిక
- చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదన్న ట్రంప్
- ఇప్పటికే 75 శాతం ఇరాన్ లక్ష్యాలను ధ్వంసం చేశామని వెల్లడి
- హర్మూజ్ జలసంధిని మూసివేసి ఆర్థికంగా దెబ్బతీస్తున్నామన్న ట్రంప్
- ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారనీయబోమని స్పష్టీకరణ
- తాము అణ్వాయుధాలను ఉపయోగించబోమని హామీ




## కొత్త ఏఐ 'మిథోస్' కలకలం

- బ్యాంకర్లకు నిర్మలా సీతారామన్ హెచ్చరిక
- 'క్లాడ్ మిథోస్' అనే కొత్త ఏఐ సైబర్ భద్రతకు ముప్పుగా మారిందన్న ఆందోళనలు
- నిర్మలా సీతారామన్ బ్యాంకర్లతో ఉన్నతస్థాయి సమావేశం
- ముప్పును ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని బ్యాంకులకు ఆదేశం



## కృష్ణా తీరాన
## సింగపూర్ మెరుపులు

- మెరీనా బ్యారేజీని పరిశీలించిన ఏపీ మంత్రులు
- సింగపూర్ పర్యటనలో మెరీనా బ్యారేజీని సందర్శించిన ఏపీ మంత్రుల బృందం
- వరద నియంత్రణ, నీటి సంరక్షణ విధానాలపై అధ్యయనం
- బ్యారేజ్ ప్రాముఖ్యతను వివరించిన ఖూ టెంగ్ చై
- కృష్ణా తీరంలో ఇటువంటి మోడల్ అమలుపై మంత్రుల చర్చ

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 24 :**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రుల బృందం, అక్కడి ప్రసిద్ధ మెరీనా బ్యారేజీని సందర్శించి అధ్యయనం చేసింది. వరద నియంత్రణ, నీటి సరఫరా, పర్యాటకాన్ని ఒకేచోట మేళవించిన ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణ శైలిని, - మిగతా 2 లో

## ఇది నాకు కూడా
# కొత్తగానే ఉంది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు
- దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం
- కార్యకర్తలే టీడీపీకి అధినేతలని, ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలని పిలుపు
- ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 24 :**
"నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, - మిగతా 2 లో




## బీటెక్ విద్యార్థులే లక్ష్యంగా
## హ్యూమన్ ట్రాఫికింగ్

- ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ
- ట్రాఫికింగ్ పై విజయవాడలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన రాయపాటి శైలజ
- ట్రాఫికింగ్ అనేక రూపాల్లో జరుగుతుందన్న శైలజ
- ఉద్యోగాలు ఇప్పిస్తామని విదేశాలకు తీసుకెళ్లి సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారని వెల్లడి

వార్త సంధ్య
RNI TGTEL/25/A5065
జనరల్ న్యూస్
శనివారం
25 - 04 - 2026


# సంపాదకీయం

## చక్కబడేదెన్నడు?

మణిపూర్‌లో తీవ్ర హింసాత్మక ఘటనలు జరిగి మూడేళ్లు కావస్తున్నా అక్కడింకా పరిస్థితులు చక్కబడలేదని తాజా ఉదంతాలు నిరూపిస్తున్నాయి. 2023 మే నెలలో హింసకు దారితీసిన వదంతులే ఇప్పటికీ ఆ రాష్ట్రాన్ని శాసిస్తున్నాయి. బీరేన్ సింగ్ నాయ కత్వంలోని బీజేపీ ప్రభుత్వం పోయి రాష్ట్రపతి పాలన వచ్చింది. అది ఏడాది కొనసాగాక మొన్న ఫిబ్రవరిలో ఆ పార్టీకి చెందిన ఖేమ్‌చంద్ సింగ్ ఆధ్వర్యాన కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కానీ పరస్పర అపనమ్మకం, జాతి విద్వేషాలు ఆగిందిలేదు. వందలాదిమంది ఆయుధాలు ధరించి గుంపులుగా బయల్దేరి ఊళ్లమీద పడి నిర్విచక్షణగా హత్యాకాండకు, అత్యాచారాలకు పాల్పడటం, ప్రార్థనా స్థలాలు, ఆవాసాలు తగలబెట్టడం ఇప్పుడు లేక పోవచ్చుగానీ... అవతలి పక్షంపై ఆగ్రహావేశాలు తగ్గలేదు. తరచుగా నిరసన ప్రదర్శనలు జరగటం, రహదారులను స్తంభింపజేయటం ఆగలేదు. కేంద్ర బలగాల సంఖ్యను పెంచటం, నిరంతర పహారా వంటివి హింసాత్మక ఉదంతాలను గణనీయంగా కట్టడి చేశాయి. కానీ ఇప్పటికీ విద్వేషాన్ని రెచ్చగొట్టే సందేశాలూ, తప్పుడు సమాచారం వ్యాప్తిలోనే ఉన్నాయి. ఈ నెల మొదటివారంలో ఒక ఇంటిపై బాంబుపడి ఇద్దరు పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయిన ఉదంతమే ఇందుకు ఉదాహరణ. ఆ బాంబు కుకీలు నివసిస్తున్న ప్రాంతంనుంచి వచ్చిపడిందనీ, వారికి భద్రతా బలగాలు కొమ్ముకాస్తున్నా యనీ ప్రచారం వెల్లువెత్తడంతో జనం ఒక సీఆర్‌పీఎఫ్ శిబిరంపై దాడి చేశారు. అటుగా వాహనంలో వెళ్తున్న అస్సాం రైఫిల్స్‌కు చెందిన అధికారిని గుంపు చుట్టుముట్టి దౌర్జన్యం చేసింది. ఆయనను హతమార్చేందుకు ప్రయత్నిస్తుండగా భద్రతా బలగాలు రక్షించగలిగాయి. మొన్న మంగళవారం ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న ముఖ్య మంత్రిని ఆందోళనకారులు అడ్డుకున్నప్పుడు లాఠీచార్జి చేసినా, బాష్పవాయు గోళాలు ప్రయోగించినా ఫలితం లేకపోయింది. చివరకు హెలికాప్టర్ తెప్పించుకుని అక్కడినుంచి ఆయన బయటపడాల్సి వచ్చింది. అంతకుముందు ఒక మాజీ సైనికుడితో సహా ఇద్దరు నాగా జాతీయుల్ని మిలిటెంట్లు హతమార్చారు. మూడేళ్ల క్రితం మెయితీలకూ, కుకీలకూ మధ్య వైరం హింసకు దారితీయగా ఇప్పుడు మెయితీల గురి నాగాలపై కూడా పడింది. ఒక పద్ధతి ప్రకారం వదంతులు వ్యాప్తిచేయటం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించటం ఇంకా ఆగలేదు. అప్పటికీ, ఇప్పటికీ తేడా ఏమంటే... ఆ వదంతుల్ని ఖండిస్తూ పోలీసులు ప్రకటనలు విడుదల చేస్తున్నారు. కానీ ఉద్రిక్తతల్ని ఆపటంలో అవి పెద్దగా ఉపయోగపడటం లేదు. గతంలో బీరేన్ సింగ్ ప్రభుత్వ హయాంలో మెయితీలకు చెందిన సాయుధ మిలిటెంట్ సంస్థ ఆరంబాయ్ టెంగోల్‌ను చూసీచూడనట్టు వదిలేశారు. కుకీల 'దురాక్రమణల్ని' అడ్డుకునే పేరిట ఏర్పడిన ఆ సంస్థ కుకీలకూ, నాగాలకూ మాత్రమే కాదు, వారిని ప్రశ్నించే మెయితీలకు సైతం పెద్ద బెడదగా పరిణమించింది. బెదిరించటం, దౌర్జన్యం చేయటం, బలవంతంగా వసూళ్లకు పాల్పడటం ఆ సంస్థకు నిత్యకృత్యమైంది. మూడేళ్లనాటి ఉదంతాలతో పోలిస్తే హింసాత్మక ఘటనలు తగ్గివుండొచ్చు. కానీ ఇప్పటికీ సమాజం చీలికలు, పేలికలుగా ఉంది. మెయితీలూ, కుకీలూ ఒకరి ప్రాంతంలోకి ఒకరు వెళ్లలేకపోతున్నారు. పనిచేయగలిగిన సత్తావుండి అది దొరుకుతుందన్న భరోసా ఉన్నచోటకు పోలేకపోవటం, పై చదువులకు అర్హతలున్నా ఊరు కదల్లేక పోవటంకన్నా మించిన హింస ఏం ఉంటుంది? పరిమిత వనరులు, ఉపాధి లేమి, భిన్న తెగలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవటంవంటి కారణాలవల్లే అసంతృప్తి అవధులు దాటుతోంది. యువతకు ఉపాధి కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం, వారికి మెరుగైన అవకాశాలు రావటానికి తగిన ప్రణాళికలు రూపకల్పన చేయటంవంటి ప్రయత్నాలు ఎక్కడా కనబడవు. కనుకనే మిలిటెంట్ సంస్థల ఆధిపత్యం సాగుతోంది. మౌలిక సమస్యల్ని పరిష్కరించలేని రాజకీయ నేతలు ఓట్లు రాబట్టుకోవటానికి మాత్రం ఆయా తెగల్ని శాసించగల మిలిటెంటు సంస్థలకు సహకరిస్తున్నారు. ఇది కొనసాగినంత కాలమూ మణిపూర్ నెత్తురోడుతూనే ఉంటుంది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిస్తేనే ఆ రాష్ట్రం తెరిపిన పడుతుంది.

## కృష్ణా తీరాన సింగపూర్ మెరుపులు

**మొదటిపేజీ తరువాయి -** నిర్వహణ విధానాలను మంత్రులు క్షుణ్ణంగా పరిశీలించారు. తమ సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రులు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ తదితరులు మెరీనా బ్యారేజీని సందర్శించారు. పర్యావరణానికి హాని కలగకుండా నీటి సమస్యలను అధిగమించడం, గ్రీన్ రూఫ్ వంటి కట్టడాలతో దీనిని ఒక పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దారనే విషయాలను నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్ డైరెక్టర్ ఖూ టెంగ్ చై మంత్రుల బృందానికి వివరించారు. ఈ పర్యటన అనంతరం హోంమంత్రి అనిత స్పందిస్తూ, మెరీనా బ్యారేజ్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో, కృష్ణా నది తీరాన కూడా ఇటువంటి ఆధునిక అభివృద్ధి నమూనాలను అమలు చేసే అవకాశాలపై తమ బృందం చర్చించినట్లు వెల్లడించారు.

## ఒప్పందం కుదరకపోతే దాడులే

**మొదటిపేజీ తరువాయి -** ఇరాన్‌తో చర్చలు విఫలమైతే సైనిక చర్య పునఃప్రారంభించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చారు. అయితే, ఒప్పందం కుదుర్చుకోవడానికి తనకేమీ తొందరలేదని స్పష్టం చేశారు. శాశ్వతమైన ఒప్పందం కోసమే చూస్తున్నానని, ఒకవేళ టెహ్రాన్ ఒప్పుకోకపోతే మిగిలిన 25 శాతం లక్ష్యాలను కూడా సైనిక చర్య ద్వారా పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఇప్పటికే జరిగిన దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని పూర్తిగా ఓడించామని ట్రంప్ పేర్కొన్నారు. "మేం ఇప్పటికే 75 శాతం లక్ష్యాలను ఛేదించాం" అని చెబుతూ, ఇరాన్ నావిక, వాయు, క్షిపణి సామర్థ్యాలకు తీవ్ర నష్టం కలిగించామని వివరించారు. వ్యూహాత్మకంగా కీలకమైన హార్మూజ్ జలసంధిపై తమకు పూర్తి నియంత్రణ ఉందని, ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచేందుకు దాన్ని మూసివేశామని తెలిపారు. "మేం జలసంధిని తెరిస్తే, వారికి రోజుకు 500 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. ఒప్పందం కుదిరే వరకు అలా జరగనివ్వను" అని ఆయన అన్నారు. ఈ వివాదం మొత్తం ఇరాన్ అణ్వస్త్రం చుట్టూనే తిరుగుతోందని ట్రంప్ స్పష్టం చేశారు. "వారు అణు బాంబును కలిగి ఉండటానికి వీల్లేదు. దాన్ని మేం జరగనివ్వం" అని అన్నారు. అదే సమయంలో అమెరికా మాత్రం అణ్వాయుధాలను ఉపయోగించదని హామీ ఇచ్చారు. "నేను దాన్ని వాడను. అణ్వాయుధాన్ని ఎవరూ ఉపయోగించకూడదు" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా విజ్ఞప్తి మేరకు ఇరాన్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న ఎనిమిది మంది మహిళలను విడుదల చేయనున్నారని, ఇది తమ దౌత్యపరమైన విజయమని ఆయన సూచించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత



**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగులకు భారీ ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గత పదేళ్లుగా పేరుకుపోయిన రూ.6,200 కోట్ల రిటైర్మెంట్ బకాయిలను రాబోయే 100 రోజుల్లో చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. 2014 తర్వాత పదవీ విరమణ పొంది, రావాల్సిన ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల పట్ల మానవీయ దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అవసరమైన నిధుల సమీకరణకు ప్రభుత్వం తక్షణమే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉన్న ఈ 'రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్ కమిటీ' నేటి నుంచే కార్యాచరణను ప్రారంభించనుంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాలతో చర్చించి పక్కా ప్రణాళికను సిద్ధం చేయనుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50 శాతం నిలుపుదల చేసి ఆ నిధులను బకాయిల చెల్లింపునకు సర్దుబాటు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రులంతా ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. గురువారం జరిగిన కేబినెట్ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 2014కు ముందు ఉద్యోగులు రిటైర్ అయిన నెల రోజుల్లోనే అన్ని ప్రయోజనాలు అందేవని, కానీ కేసీఆర్ హయాంలో వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఒక్క రూపాయి కూడా బకాయి లేదని, ఇప్పుడు రూ.6,200 కోట్ల భారాన్ని తమ ప్రభుత్వం బాధ్యతగా స్వీకరిస్తోందని స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబాలు పడుతున్న ఆవేదనపై కేబినెట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని ఆయన వివరించారు. బకాయిల చెల్లింపు షెడ్యూల్‌పై పూర్తి స్థాయి స్పష్టత కోసం వచ్చే నెల 4వ తేదీన మరోసారి మంత్రివర్గం సమావేశం కానుంది. ఇకపై రిటైర్డ్ ఉద్యోగులు సచివాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే నిధులు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం తెలిపింది.

# ఇది నాకు కూడా కొత్తగానే ఉంది



**మొదటిపేజీ తరువాయి -** జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. "నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

## బీటెక్ విద్యార్థులే లక్ష్యంగా హ్యూమన్ ట్రాఫికింగ్




**మొదటిపేజీ తరువాయి -** మానవ అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా రైల్వే పోలీసులతో కలిసి విజయవాడ రైల్వే స్టేషన్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ట్రాఫికింగ్ అనేది అనేక రూపాల్లో జరుగుతుందని శైలజ తెలిపారు. యువతను సోషల్ మీడియా ద్వారా ఆకర్షిస్తున్నారని... ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి, అక్కడకు తీసుకెళ్లి సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారని తెలిపారు. ఇది కొత్త రకం ట్రాఫికింగ్ అని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ వంటి ఆధునిక టెక్నాలజీని వాడుతున్నట్లు తెలిపారు. బాధితులను కేవలం రక్షించడమే కాకుండా, వారు అనుభవించే మానసిక ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు సైకలాజికల్ కౌన్సెలింగ్ కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు. అపరిచితులతో సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని, ఏ చిన్న అనుమానం వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు.

## హుగ్లీ నదిలో ప్రధాని నరేంద్ర మోదీ పడవ ప్రయాణం



**మొదటిపేజీ తరువాయి -** ప్రధానమంత్రి నరంద్ర మోదీ శుక్రవారం ఉదయం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో పడవ ప్రయాణం చేశారు. పడవ నడిపేవారితో, మార్నింగ్ వాక్ చేసే వారితో ఆయన కాసేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. హుగ్లీ నదిలో బోట్ రైడ్ చేసిన మోదీ, కెమెరా చేతబట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతిలో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకు వెళ్తున్నాయని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం కొద్దిసేపు హుగ్లీ నది తీరంలో గడిపినట్లు పేర్కొన్నారు. పడవ నడిపే వారితో, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని మోదీ ప్రశంసించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తమ ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చారిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌరా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. బీజేపీలోకి రాఘవ్ చద్దా



**మొదటిపేజీ తరువాయి -** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తనతో పాటు మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ సభ్యులు కూడా బీజేపీలో విలీనం కానున్నారని చెప్పడం సంచలనం సృష్టించింది. ఢిల్లీలో సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 ఏళ్లుగా ఆప్‌కు అంకితభావంతో పనిచేశాను. కానీ ఒకప్పుడు అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు నిజాయతీ రాజకీయాలకు దూరమైంది. నేను సరైన వ్యక్తినే, కానీ తప్పుడు పార్టీలో ఉన్నాను. అందుకే పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఆప్‌కు రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, వారిలో మూడింట రెండొంతుల మంది తనతో పాటు బీజేపీ వైపు వస్తున్నారని చద్దా పేర్కొన్నారు. వీరిలో ప్రముఖ క్రీడాకారుడు హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీలో రాఘవ్ చద్దా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆయన్ను రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే చద్దా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే పలు సవాళ్లను ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ నాయకత్వానికి ఈ పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది.

# కొత్త ఏఐ 'మిథోస్' కలకలం



**మొదటిపేజీ తరువాయి -** "క్లాడ్ మిథోస్" అనే అత్యంత శక్తిమంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ మోడల్ వల్ల భారత బ్యాంకింగ్ రంగానికి పొంచి ఉన్న సైబర్ ముప్పుపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం వివిధ బ్యాంకుల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఆంత్రోపిక్ అనే ఏఐ స్టార్టప్ అభివృద్ధి చేసిన 'క్లాడ్ మిథోస్' సైబర్ భద్రత విషయంలో అత్యంత అధునాతనమైనదిగా పేరుపొందింది. మనుషులు గుర్తించడంలో విఫలమైన వేలాది సైబర్ భద్రతా లోపాలను ఇది కనుగొన్నట్లు సమాచారం. కొన్ని ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో 27 ఏళ్లుగా ఉన్న లోపాలను కూడా ఇది బయటపెట్టింది. అందుకే దీన్ని సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఒకవేళ ఇది చెడు ఉద్దేశాలున్న వారి చేతికి చిక్కితే, అధునాతన హ్యాకింగ్ సామర్థ్యాలు పొందినట్లేనని ఆంత్రోపిక్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కొందరు అనధికారికంగా ఈ ఏఐని యాక్సెస్ చేశారన్న వార్తలు ఆందోళన రేపుతున్నాయి. ఈ ముప్పు అసాధారణమైనదని, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య అత్యంత జాగరూకత, సమన్వయం అవసరమని ఆర్థిక మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా పేర్కొంది. బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని, వినియోగదారుల డేటాను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ ఆదేశించారు. ముప్పును నిజ సమయంలో గుర్తించి, దాని వివరాలను బ్యాంకులు, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వంటి సంస్థల మధ్య పంచుకోవడానికి ఒక బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణమే స్పందించేందుకు వీలుగా ఒక సమన్వయ సంస్థాగత యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌కు మంత్రి సూచించారు. కేవలం భారత్‌లోనే కాకుండా, అమెరికా ప్రభుత్వం కూడా 'మిథోస్' ముప్పుపై వాల్‌స్ట్రీట్ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. మరోవైపు, ఈ ఏఐ వల్ల భారత ఆర్థిక రంగానికి ఎంత మేరకు ప్రమాదం ఉందనే అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యయనం చేస్తున్నాయి.

# ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ



**మొదటిపేజీ తరువాయి -** వారు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రుల బృందాన్ని కలిశారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు మొత్తం 32 డిమాండ్లను మంత్రుల ముందు ఉంచారు. 29 డిమాండ్లపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు, పీఆర్‌సీపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చాలా బాధాకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకు పిలుపునిద్దామని తెలిపారు. కూర్చుని మాట్లాడుకుంటే ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో జరిగిన చర్చల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ అనేది మన రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అన్నారు. మన సంస్థను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందన్న భట్టి విక్రమార్క అప్పటి పాలకులు ఎంత కఠినంగా ప్రవర్తించారో మీరందరూ చూశారని వివరించారు. గత పాలకుల మాదిరిగా తాము వ్యవహరించబోమని స్పష్టం చేశారు. ఆర్టీసీకి సంబంధించిన పాలనాపరమైన, విధానపరమైన నిర్ణయాలపై కచ్చితంగా చర్చిద్దామన్నారు. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకుందామన్నారు. మరోవైపు ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతి లో నిరసనలు తెలుపుకోవాలని, ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని, అయితే కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే శంకర్ గౌడ్ లాంటి ఘటనలు జరుగుతున్నాయన్న పొన్నం, నేతలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ఆర్టీసీ జేఏసీ నేతలు నిర్ణయించారు. కార్మికుల వేతనం నుంచి రూ.300 లేదా రూ.200 ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రతీ ఉద్యోగి రూ.300 లు ఇస్తే రూ.1.30 కోట్లు, రూ.200 లు ఇస్తే రూ.75 లక్షలు శంకర్‌గౌడ్ కుటుంబానికి ఇవ్వనున్నారు.

## బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కల్వకుంట్ల కవిత



**మొదటిపేజీ తరువాయి -** నేడు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పేరు మార్పు మొదలు ప్రతి విషయంలో టీఆర్ఎస్ మారిందని, దీనితో ఆ పార్టీకి ప్రజలతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా తన ప్రాథమిక ఉద్దేశం, మూల సిద్ధాంతం నుంచి పక్కకు తప్పుకుంటే ఆ పార్టీ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ప్రాథమిక ఉద్దేశం నుంచి పక్కకు తప్పుకోవడం వల్ల ఆ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మారినా తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. వీటిని సాధించడమే తాను ప్రారంభించబోయే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల కోసం పని చేసే స్వచ్ఛమైన ప్రాంతీయ పార్టీ అవసరం ఇప్పుడు తెలంగాణకు ఉందని అన్నారు.

# గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**క్రిటికల్ కేర్, ఐసీయూ,ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలు ప్రారంభించాలి**

**గోదావరిఖని జనరల్ హాస్పిటల్**

**జనరల్ సర్జన్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్–24( వార్త సంధ్య) :** గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గోదావరిఖని జనరల్ హాస్పిటల్ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్యను పెంచాలని, ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ కేర్ ఐసీయూలో సర్జరీలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని గమనించి, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బంది విధులను కచ్చితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డిసిహెచ్ఎస్ శ్రీధర్, హెచ్ఓడీ డాక్టర్. మంజూష, డాక్టర్ లు అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు**







**జగిత్యాల జిల్లా బ్యూరో ఏప్రిల్ 24(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి,వారికి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని కొనియాడింది.2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ శ్రేణులపై దాడులు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు: బండి రమేష్ హెచ్చరిక



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, అంతేకాని భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. నిన్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ రాజేంద్ర కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బీఆర్ఎస్ నాయకుల తీరుపై నిప్పులు చెరిగారు.

### సభ్యత, సంస్కారం మరిచిన క్రిశాంక్

బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్‌ను ఉద్దేశించి బండి రమేష్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగిన క్రిశాంక్, ఇలా దాడులకు దిగడం సభ్యత కాదు, సంస్కారం అంతకంటే కాదు. ఎవరో ఫార్వర్డ్ చేసిన పోస్ట్‌ను ట్రోల్ చేసినంత మాత్రాన ఇంటికి వచ్చి దాడి చేస్తారా? నువ్వు గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నుండి నాయకుడిగా ఎదిగావనే విషయం గుర్తుంచుకో. నీ రాజకీయ మూలాలను మర్చిపోయి ప్రవర్తించడం తగదు" అని హితవు పలికారు.

### మేమూ తలచుకుంటే పరిస్థితి వేరేలా ఉండేది

మరో బీఆర్ఎస్ నాయకుడు ఫేస్‌బుక్‌లో 'ఇంట్లో దూరి కొడతాం' అని పెట్టిన పోస్ట్‌పై బండి రమేష్ తీవ్రంగా స్పందించారు. "మేము నీతి లేని రాజకీయాలు చేయాలనుకుంటే.. ఒక ఆడబిడ్డ నీ ఇంటి ముందు కూర్చుని శాపనార్థాలు పెడుతున్నప్పుడే మేము నీ ఇంట్లోకి దూరి కొట్టేవాళ్లం. కానీ మీ పార్టీలోని అసభ్యకర విషయాలు మాకెందుకు అని సంస్కారంతో వదిలేశాము. దాన్ని మా చేతకానితనంగా భావించవద్దు" అని హెచ్చరించారు.

### పోలీసులకు ధన్యవాదాలు – కార్యకర్తలకు అభినందనలు

దాడి జరిగిన వెంటనే వేగంగా స్పందించి నిందితులను అరెస్ట్ చేసిన కూకట్‌పల్లి పోలీసులకు బండి రమేష్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ కార్యకర్తపై దాడి జరగగానే పెద్ద సంఖ్యలో తరలివచ్చి అండగా నిలిచిన కాంగ్రెస్ శ్రేణులను ఆయన అభినందించారు. కాంగ్రెస్ నాయకులపై కానీ, కార్యకర్తల జోలికి కానీ వస్తే సహించేది లేదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

# బీడీ కార్మిక మహిళలకు సంజీవని శక్తి కిట్లు పంపిణీ



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 24(వార్త సంధ్య ) :** బీడీ కార్మిక మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దుబ్బాక మండలం శివాజీ నగర్ తాండలో సంజీవని శక్తి స్కీమ్ కింద కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టీమ్ కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీడీ కార్మిక మహిళలను కలిసి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని, వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు సంజీవని శక్తి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ, "సంజీవని కిట్ మీ ఆరోగ్యానికి బలం, మీ జీవితానికి ధైర్యం ఇస్తుంది. మీకు ఎల్లప్పుడూ నేను తోడుగా ఉంటాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దేవేందర్, సర్పంచ్ బానోతు సునీత సంతోష్, ఉప సర్పంచ్ భవిష్ బాబు, మహేందర్ గౌడ్, పరశురామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే వానాకాలంలో సాగు చేసే సన్న వరి రకాలపై మంత్రి కీలక సమీక్ష

- రైతులు ఎక్కువగా ఎంచుకునే విత్తనాలు, అధిక దిగుబడి మరియు మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాలనే అందుబాటులో ఉంచాలి.
- ఎశీఎస్పి భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు కేంద్రంపై మంత్రి తుమ్మల విమర్శలు
- ఎం.ఎస్.పి ప్రకటించిన పంటలన్నింటిని కేంద్రమే కొనాలని మంత్రి డిమాండ్



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 24 :** కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ప్రకటించి, పంటలను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. దీంతో రాష్ట్రంపై అధిక భారం పడుతుందని తెలిపారు. ఎమ్మెస్పి ప్రకటించిన ప్రతి పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ రోజు సచివాలయంలో వ్యవసాయశాఖ కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి మరియు కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి తుమ్మల, వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అందుబాటులో ఉంచాల్సిన వరి రకాల ఎంపిక, విత్తన లభ్యత, సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం -1638, -44, 962, 1798 మరియు మరికొన్ని సన్న రకాలను సిద్ధం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత సంవత్సరం 33 రకాల సన్న రకాలను అందుబాటులో ఉంచడం వలన రైతులు అమ్మకాల సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు, కొన్నింటికి బోనస్ కూడా రాకుండా ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పరిమిత రకాలు మరియు రైతులకు అధిక దిగుబడి ఇచ్చే రకాలు అందుబాటులో ఉంచడంపై దృష్టి పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకొని, రాష్ట్రం మరియు కేంద్రం కొనుగోలు చేసే పరిమాణాల ఆధారంగా విత్తనాల సరఫరా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుండి 9 వరకు జరిగే రైతు ఉత్సవాల కార్యక్రమంలో మే 4 వ తేదిన ఈ విత్తనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మే 15 కల్లా ఎంపిక చేసిన విత్తన రకాలను రైతులకు సిద్ధంగా ఉంచాలని అధికారులకు అన్నారు. అధిక దిగుబడి మరియు మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాలనే అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. సీడ్ కార్పొరేషన్ ద్వారా ఈ విత్తనాలను సరఫరా చేయడంతో పాటు, ప్రైవేట్ కంపెనీలు కూడా ఇదే రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం విత్తన కంపెనీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని వ్యవసాయశాఖ సెక్రటరీకి సూచించారు. వచ్చే మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో కూడా ఇదే విషయంపై చర్చించాలని సూచించారు. ఈ రకాలతో రైతులకు మేలు జరగాలని, ప్రభుత్వం ఏఏ పంటలను కొనాలనుకుంటుందో రైతులు ముందుగానే తెలుసుకునేలా వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఎం ఎస్ పి శాస్త్రీయంగా లేదని, కేంద్రప్రభుత్వం విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి అన్నారు. ఎం.ఎస్.పి విషయంలో రైతు సంఘాల మరియు స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను కేంద్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు. మంత్రి మాట్లాడుతూ.. కేంద్రం కేవలం ఎం ఎస్ పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ఎం ఎస్ పి ధర ప్రకటించి, ఏమి పట్టనట్టు ఉంటుందని, రైతులకు ఆ ధర అందు తుందో, లేదో చూడట్లేదని అన్నారు. బహిరంగ మార్కెట్లో కూడా ఎంఎస్పి ధర అందే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ లాంటి రాష్ట్రాలలో రైతులు మద్దతు ధర రాకుండా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రైతుల వద్ద నుండి మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీంతో ప్రభుత్వం అదనపు భారం పడుతోందని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వంపై 2000 నుండి 3000 కోట్లు అదనంగా భారం పడుతుందని, అయినప్పటికి కేంద్రం నుండి ఎలాంటి సహాకారాలు అందడం లేదని అన్నారు. ప్రకటించే ప్రతి పంటను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయశా ఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి**

**ఆర్థిక స్వావలంబన సాధించాలి**

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**





**భద్రాద్రి జిల్లా బ్యూరో ఏప్రిల్ 24 (వార్తా సంధ్య) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత



సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని . ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేతివృత్తులతో, శ్రమశక్తి తో యువత ముందుకు సాగాలి

# మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు.



**జగిత్యాల జిల్లా బ్యూరో ఏప్రిల్ 24(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు. యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని,ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని,ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని,పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని,దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని,అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జగన్నాథ్ పూర్–బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని, హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని,ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయం ఉపాధి కోర్సులను అందిస్తున్నారని,యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని, చేతివృత్తులు,రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని,దండయాత్రల వల్ల నష్టపోయామని,ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని,చేతివృత్తులతో,శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతం డబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు.పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్ గా

**బిరుదు ఇవ్వాలని అన్నారు.**

అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు.స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ,తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు.శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి,పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు.ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని,సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఆర్గనైజర్లు రఘుపతి, విజయ, శ్రీకాంత్,శ్యామల,దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 24:** మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటి అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం బి.ఎన్.రెడ్డి నగర్ లోని దుర్గాస్థలి దేవాలయ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్, చేపూరి శంకర్ లు ప్రారంభించారు. రక్తదానం చెసిన యువకులను వారు అభినందించి... ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రక్తదానం ప్రాణదానంతో సమానమని...ఒకరు రక్తదానం చేస్తే ఆ రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రక్తదాతలే నిజమైన హీరోలు అని అన్నారు. తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామని అన్నారు.. దేశంలో రోజుకు 12 వేల మంది తలసేమియా బాధితులు మరణిస్తున్నారని..వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్త దానం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ చైర్మన్ చిన్నోజు శ్రీనివాసులు, రెడ్ క్రాస్ డాక్టర్ రామ సుబ్బారెడ్డి, సునీల్ కుమార్, నరసింహారావు, సంతోష్, ఐ ఎఫ్ ఎల్ బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్, లోకేష్ పటేల్, కుమార్, ఆలయం కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్ నిర్మాణ పనులును ఎం.ఎం.సి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధ్వజమెత్తిన -- మాజీ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 24:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మాజీ జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నిర్మిస్తున్న బొమ్మల గుడి నుండి డబల్ బెడ్ రూమ్,తట్టి అన్నారం మరయు నాగోల్ కి వెళ్లే ప్రధాన దారి సీ.సీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సి.సి రోడ్డు నిర్మాణం పనులు ఎం.ఎం.సి అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన సుమారు రూ:- 2.00 కోట్ల నిధులతో సాంక్షన్ అయిన పనులను దాదాపు రెండు నెలల నుండి కొనసాగుతున్న పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని దాదాపు 30 కాలనీవాసులకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని,అధికారుల నిర్లక్ష్యం వహించకుండా తొందరగా పనులు పూర్తి చేసి ప్రజలు పడుతున్న సమస్యను పరిష్కరించాలని రోడ్లను తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని, లేనియెడల దాదాపు 30 కాలనీలో సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రధాన కార్యాలయాన్ని, ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి
## మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 24:** మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ ప్రాంతంలోని వివిధ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సమస్యలపై మాజీ జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీలోని సాయిబాబా గుడి పక్కనున్న వీధులను మరయు

**పర్యవేక్షించిన వివిధ కాలనీలు:**

అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, పవనగిరి కాలనీ (ఫేజ్1),లక్ష్మీ భవాని కాలనీ మరియు ఇతర పరిసర సమస్యలు ఉన్న కాలనీలలో స్వయంగా పరిశీలిస్తూ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి పరిస్థితిని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ఆర్.టి.సి ఎక్స్టెన్షన్ కాలనీలో దాదాపు 20 సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు పూర్తిగా దెబ్బతిని, నిత్యం డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతోందని తెలిపారు. చిన్న వర్షం పడినా రోడ్లన్నీ డ్రైనేజీ నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయని, దీని వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా జి.హెచ్.ఎం.సి నుండి ఎం.ఎం.సి గా మారినప్పటి నుండి ఈ సమస్యలకు సంబంధించి జలమండలి అధికారులు ఎస్టిమేషన్లు సిద్ధంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు పనులకు అనుమతులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య చాలా తీవ్రమైనది. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అన్నారు. జలమండలి మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా పైపులైన్ల మరమ్మత్తులు చేపట్టాలి. తక్షణమే ఎస్టిమేషన్ వేసిన పనులకు సాంక్షన్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అందరినీ అందరితో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, అంజలి రెసిడెన్సి అధ్యక్షులు రాజు గౌడ్, పవనగిరి కాలనీ (ఫేజ్1) అధ్యక్షులు సాయిలు గౌడ్,ఎల్లారెడ్డి కాలనీ (ఫేజ్2) అధ్యక్షులు శ్రీనివాస్,పవనగిరి కాలనీ (ఫేజ్3) హరి ప్రసాద్,ఆర్టీసీ ఎక్స్టెన్షన్ కాలనీ సభ్యులు రామారావు, విజయలక్ష్మి,నరేష్ శ్రీనివాస్,జనార్ధన్ రెడ్డి,రామిరెడ్డి,నాగమ్మ, గణేష్ మరియు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 24:** హయత్ నగర్ అనుమగల్‌లో జరుగుతున్న అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ఐదు సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని,యువజన సంఘం భవనం నిర్మాణం పూర్తయిన

తర్వాత స్థానిక యువతకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్దేశిత కాలంలోనే పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, హయత్ నగర్ మాదిగ సంఘం అధ్యక్షులు జెనిగే కుమార్,బస్తీ వాసులు గంగాని లక్ష్మయ్య, జయ ఈశ్వర్, జెనిగే గిరి, యాదగిరి, అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**90 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధం**

**8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలతో సహా**

**ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి ఏర్పాటు**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 24 :** రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు,జెనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళ్లు,ఫైనాన్స్,మార్కెటింగ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు.అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు,డ్రైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలిలను నియమించాలన్నారు. తూకం ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్ల కుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యాం తరలి రాకుండా ఉండేలా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘాను తీవ్రతరం చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అయ్యో మొత్తాలను రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిగేలా పౌర సరఫరాలశాఖా మార్కెటింగ్ శాఖలతో పాటు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.



# నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య.. స్పందించిన బండి సంజయ్

**శంకర్ గౌడ్‌ది ప్రభుత్వ హత్య అన్న బండి సంజయ్**

**ప్రభుత్వం కాలయాపన కోసం కమిటీలు వేసి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శ**

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారని వెల్లడి**



నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం కాలయాపన కోసం కమిటీలు వేసి మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు కోరుతున్నారని చెప్పారు.ఆర్టీసీ కార్మికుల డిమాండ్‌లలో న్యాయం ఉందని బండి సంజయ్ అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లకు బీజేపీ మద్దతు పలుకుతుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడి తమ కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లిస్తామని కాంగ్రెస్ తన 'అభయహస్తం' హామీల జాబితాలో పేర్కొందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పిస్తామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తామని కూడా చెప్పిందని గుర్తు చేశారు.

# ముఖం కాలిపోయింది, మాట్లాడలేరు.. మొజ్తబా ఖమేనీ ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ..?

**తీవ్ర గాయాలతో అజ్ఞాతంలోకి వెళ్లిన ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ**

**ముఖం, పెదవులు తీవ్రంగా కాలిపోవడంతో మాట్లాడటం కష్టంగా మారిన వైనం**

**భవిష్యత్తులో ఆయన ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ అవసరమని కథనం**

**రహస్య లేఖల ద్వారా దేశాన్ని పాలిస్తున్నారని వెల్లడించిన 'ది న్యూయార్క్ టైమ్స్'**

**అధికారం సైనిక జనరల్స్ చేతుల్లోకి.. కీలక నిర్ణయాలన్నీ వారే తీసుకుంటున్నారని వెల్లడి**



ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారు, స్పృహలోనే ఉన్నారు. కానీ ఓ దాడిలో తీవ్రంగా గాయపడటంతో ఆయన ఇప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లారు. బయటి ప్రపంచానికి కనిపించకుండా, వినిపించకుండా పాలనలో చురుగ్గా ఉన్నప్పటికీ, దేశంలో అధికారం ఆయన చేతుల్లో నుంచి సైనిక జనరల్స్ వైపు మళ్లింది. ఈ సంచలన విషయాలను 'ది న్యూయార్క్ టైమ్స్' తన ప్రత్యేక కథనంలో వెల్లడించింది.పత్రిక కథనం ప్రకారం మొజ్తబా ఖమేనీకి తీవ్ర గాయాలైనప్పటికీ, ఆయన మానసికంగా చాలా చురుగ్గా ఉన్నారు. అయితే, ఆయన శరీరం తీవ్రంగా దెబ్బతింది. ఆయన కాలికి మూడుసార్లు ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం కృత్రిమ కాలు కోసం ఎదురుచూస్తున్నారని రిపోర్ట్ పేర్కొంది. ఒక చేతికి కూడా శస్త్రచికిత్స జరగ్గా, అది నెమ్మదిగా కోలుకుంటోంది. అన్నింటికంటే ముఖ్యంగా ముఖం, పెదవులు తీవ్రంగా కాలిపోవడంతో మాట్లాడటం కష్టంగా మారిందని, భవిష్యత్తులో ప్లాస్టిక్ సర్జరీ అవసరమని కథనం వివరించింది. ఈ గాయాల వల్లే ఆయన ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. బలహీనంగా కనిపించడం ఇష్టం లేకే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.ఆయనకు సందేశాలు చేరవేయడానికి, ఆయన నుంచి ఆదేశాలు స్వీకరించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. చేతితో రాసిన లేఖలను సీల్డ్ కవర్లలో ఉంచి, కార్లు, మోటార్‌సైకిళ్లపై మానవహారంలా ఒకరి నుంచి ఒకరికి అందిస్తూ ఆయన రహస్య స్థావరానికి చేరవేస్తున్నారు. ఇజ్రాయెల్ తమను గుర్తించి దాడి చేయొచ్చనే భయంతో సీనియర్ అధికారులు కూడా ఆయన్ను కలవడం లేదని రిపోర్ట్ తెలిపింది.ఖమేనీకి కమ్యూనికేషన్ పరిమితం కావడంతో, దేశంలో అధికారం సైనిక జనరల్స్ చేతుల్లోకి వెళ్లింది. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్లు ఇప్పుడు యుద్ధం, దౌత్యం, జాతీయ భద్రత వంటి కీలక అంశాలపై పూర్తి పట్టు సాధించారు. "మొజ్తబా ఒక బోర్డు డైరెక్టర్‌లా వ్యవహరిస్తుంటే, జనరల్స్ బోర్డు సభ్యులుగా మారి అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు" అని మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనెజాద్ సలహాదారు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ మార్పుతో దేశాధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి వంటి పౌర నాయకులు కీలక నిర్ణయాల్లో నామమాత్రంగా మారారు. వారు కేవలం దేశీయ వ్యవహారాలకే పరిమితమయ్యారు.అమెరికా నావికా దిగ్బంధనం కొనసాగుతున్నప్పుడు చర్చలు వద్దని సైనిక కమాండర్లు వ్యతిరేకించడంతో, అమెరికాతో జరగాల్సిన చర్చలు కూడా విఫలమయ్యాయి. మొత్తంగా ఇరాన్‌లో పాలన మారనప్పటికీ, అధికారం ఒక వ్యక్తి చేతి నుంచి సైనిక కూటమి చేతికి బదిలీ అయిందని, వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని న్యూయార్క్ టైమ్స్ కథనం స్పష్టం చేసింది.

# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మడుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికింగ్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేదు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు అర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుండు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హోత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.

నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ

## ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..







ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

## మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?








మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

## మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

### ఆయిల్స్..

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### మొక్కలు..

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

### ఈ చిట్కాలు కూడా..

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

# సముద్ర గర్భంలో ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను టార్గెట్ చేస్తున్న ఇరాన్

## హార్ముజ్ జలసంధి వద్ద కొత్త టెన్షన్




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాకస్థాయిలో కొనసాగుతున్న వేళ కొత్త న్యూస్ వెలుగులోకి వచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో ఈ సారి సంక్షోభం చమురు రవాణా మార్గాల్లో కాకుండా, సముద్ర గర్భంలో ఉన్న ఇంటర్నెట్ కేబుళ్ల ద్వారా రావచ్చని ఇరాన్ అనుకూల మీడియా నుంచి ఓ కథనం వెలువడింది. ప్రస్తుత ప్రపంచంలో సమాచారమే అత్యంత శక్తివంతమైన ఆయుధం. చమురు నిల్వలకు నిలయమైన పర్షియన్ గల్ఫ్ ప్రాంతం ఇప్పుడు ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఒక కీలకమైన నాడల్ పాయింట్‌గా మారింది.ప్రయాణించే సముద్రగర్భ కేబుల్స్ కేవలం తీగలు మాత్రమే కాదు, అవి గల్ఫ్ దేశాల ఆర్థిక ప్రాణవాయువును మోసుకెళ్లే ధమనులు. ఇరాన్ అనుబంధ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ ఇటీవల ప్రచురించిన నివేదిక.. ఈ అదృశ్య మౌలిక సదుపాయాలపై పొంచి ఉన్న ముప్పును ఒక వ్యూహాత్మక హెచ్చరికగా ప్రపంచం ముందుకు తెచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే, తదుపరి పెద్ద అంతరాయం చమురు ట్యాంకర్ల నుండి కాకుండా, సముద్రపు అడుగున ఉన్న ఈ ఇంటర్నెట్ కేబుళ్ల నుండే సంభవించవచ్చని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.హోర్ముజ్ జలసంధి భౌగోళికంగా చాలా ఇరుకైనది, ఇది కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు మాత్రమే కలిగి ఉంటుంది. ఈ చిన్న ప్రాంతం గుండానే అంతర్జాతీయ డేటా కేబుల్ వ్యవస్థలు వెళ్తాయి. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా వంటి దేశాలు తమ డిజిటల్ పరివర్తనలో భాగంగా బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్లు, క్లౌడ్ కంప్యూటింగ్, అంతర్జాతీయ కమ్యూనికేషన్ల కోసం ఈ కేబుళ్లపైనే పూర్తిస్థాయిలో ఆధారపడి ఉన్నాయి. ఇరాన్ మీడియా నివేదిక ప్రకారం.. ఈ దేశాలు ఇరాన్ కంటే చాలా ఎక్కువగా ఈ డిజిటల్ మార్గాలపై ఆధారపడి ఉండటం వల్ల, ఇవి ఆ దేశాల బలహీనతలుగా మారాయి. ఒకవేళ ఉద్దేశపూర్వకంగా గానీ లేదా ప్రమాదవశాత్తు గానీ ఈ కేబుల్స్ తెగిపోతే, అది కేవలం ఇంటర్నెట్ స్లో అవ్వడమే కాకుండా, మొత్తం ఆర్థిక వ్యవస్థలను స్తంభింపజేస్తుంది.ఈ ముప్పు సిద్ధాంతపరమైనది మాత్రమే కాదు, వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉంది. 2024, 2025లో ఎర్ర సముద్రంలో సంభవించిన కేబుల్ నష్టాలు దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు. ప్రాంతీయ యుద్ధాలు, తిరుగుబాటుదారుల చర్యల వల్ల కేబుల్స్ దెబ్బతిన్నప్పుడు, వాటిని బాగు చేయడం అసాధ్యంగా మారింది. సముద్రగర్భ కేబుల్ మరమ్మతు నౌకలు అక్కడికి వెళ్లాలంటే భద్రతాపరమైన ముప్పులు ఎదురవుతాయి .దీనివల్ల మరమ్మతులకు నెలల సమయం పడుతుంది. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు గతంలో ఇటువంటి మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించడం, ఈ ఆందోళనలను మరింత పెంచుతోంది. తస్నిమ్ నివేదికలో కేబుల్ మార్గాల మ్యాపింగ్ మరియు ల్యాండింగ్ స్టేషన్ల వివరాలను ప్రముఖంగా ప్రస్తావించడం ఒక తటస్థ విశ్లేషణలా కాకుండా, భవిష్యత్తులో యుద్ధం వస్తే వేటిని లక్ష్యంగా చేసుకోవాలో సూచించే ఒక 'టార్గెట్ లిస్ట్' వలె కనిపిస్తోందని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.మరోవైపు, కేవలం సముద్రపు అడుగున ఉన్న కేబుల్స్ మాత్రమే కాకుండా, భూమిపై ఉన్న డేటా సెంటర్లు కూడా ముప్పులో ఉన్నాయి. యూఏఈ, బహ్రెయిన్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి ప్రముఖ క్లౌడ్ సెంటర్లపై ఇరాన్ డ్రోన్ దాడులు జరిపినట్లు వస్తున్న వార్తలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు ఆధునిక యుద్ధతంత్రంలో ప్రధాన భాగాలుగా మారాయని నిరూపిస్తున్నాయి. ఒక్క చిన్న డ్రోన్ దాడి లేదా సముద్రపు అడుగున ఒక చిన్న కోత వల్ల బిలియన్ల కొద్దీ డేటా దారి మళ్లించబడవచ్చు లేదా పూర్తిగా నిలిచిపోవచ్చు. ఇది కేవలం సమాచార వ్యవస్థను మాత్రమే కాకుండా, సరిహద్దుల మీదుగా ఉన్న కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను మరియు జాతీయ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది.ఏదేమైనా సముద్రగర్భ కేబుళ్లను రక్షించడం ఏ ఒక్క దేశానికీ సాధ్యం కాని పని. ఇవి వేల కిలోమీటర్ల మేర సముద్రపు అడుగున విస్తరించి ఉండటం వల్ల నిరంతరం పర్యవేక్షించడం అసాధ్యం. ప్రస్తుతానికి నిర్ధారిత ముప్పు ఏదీ లేకపోయినప్పటికీ, ఇరాన్ మీడియా నుండి వచ్చిన ఈ హెచ్చరికలు గల్ఫ్ దేశాలకు ఒక మేల్కొలుపు లాంటివి. తమ డిజిటల్ భవిష్యత్తును కాపాడుకోవాలంటే కేవలం ఈ ఇరుకైన జలసంధిపై ఆధారపడకుండా, ఉపగ్రహ ఇంటర్నెట్ లేదా ప్రత్యామ్నాయ భూగర్భ మార్గాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటివరకు, ఈ నిశ్శబ్దమైన కానీ కీలకమైన డిజిటల్ మార్గాలు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఒత్తిడి కేంద్రాలుగా కొనసాగుతూనే ఉంటాయి.

# భారత్ ఓ నరక కూపమంటూ విషం చిమ్మిన ట్రంప్

## అందుకే అందరూ అమెరికాకు

## కుటుంబంతో సహా పరిగెడుతున్నారంటూ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికపై వలస విధానాలు, జన్మహక్కు పౌరసత్వం గురించి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ముఖ్యంగా భారతదేశం, చైనా వంటి దేశాలను ఉద్దేశించి ఆయన ఉపయోగించిన భాష, కాలిఫోర్నియా టెక్ రంగంపై చేసిన ఆరోపణలు భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అమెరికన్ రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ రాసిన ఒక జాతివివక్షపూరిత లేఖను ట్రంప్ తన ట్రూత్ సోషల్' ఖాతాలో రీ పోస్ట్ చేశారు. ఈ వివాదాస్పద లేఖలోని ముఖ్యాంశాలను పరిశీలిస్తే.. అమెరికా వలస చట్టాలలో సమూల మార్పులు తీసుకురావాలనేది ఆయన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.మైఖేల్ సావేజ్ రాసిన లేఖలో భారత్, చైనా వంటి దేశాలను "నరకం" తో పోల్చారు. "చైనా, భారత్ వంటి దేశాల నుంచి వచ్చే గ్యాంగ్‌స్టర్లు అమెరికాలో పుట్టిన తమ బిడ్డల ద్వారా పౌరసత్వం పొంది, మొత్తం కుటుంబాన్ని అక్కడికి తీసుకొస్తున్నారు" అంటూ సావేజ్ తీవ్ర విమర్శలు చేశారు. ఇలాంటి వివాదాస్పద, అవమానకర వ్యాఖ్యలను సమర్థిస్తూ పోస్ట్ చేయడం ఆయన వైఖరిపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఈ లేఖలో ట్రంప్ ప్రధానంగా 'బర్త్ రైట్ సిటిజన్‌షిప్' విధానాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అమెరికా మట్టిపై జన్మించిన ఎవరికైనా సహజంగానే పౌరసత్వం లభించే ఈ విధానం వల్ల, వలసదారులు తమ పిల్లల ద్వారా మొత్తం కుటుంబాన్ని అమెరికాకు తీసుకువస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో భారతదేశం, చైనా వంటి దేశాలను "నరక కూపాలు"గా అభివర్ణించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. పౌరసత్వం పొందిన తర్వాత 'చైన్ మైగ్రేషన్' ద్వారా విస్తృత కుటుంబ సభ్యులను దేశంలోకి తీసుకురావడం వల్ల అమెరికా వనరులపై భారం పడుతోందని ఆయన వాదించారు. ఈ అంశంపై కోర్టులు లేదా న్యాయవాదులు నిర్ణయం తీసుకోకూడదని, నేరుగా ప్రజల ఓటింగ్ ద్వారానే దీనిని తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.కాలిఫోర్నియాలోని సిలికాన్ వ్యాలీ, టెక్ రంగంపై కూడా ఈ లేఖలో సంచలన ఆరోపణలు





ఉన్నాయి. టెక్ ఉద్యోగాల్లో భారతీయులు, చైనీయుల ఆధిపత్యం పెరిగిపోవడం వల్ల అమెరికన్లకు అవకాశాలు దక్కడం లేదని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ వాదనలకు మద్దతుగా ఆయన ఎటువంటి అధికారిక గణాంకాలను లేదా ఆధారాలను చూపలేదు. వలసదారులు అమెరికాలోని ఆరోగ్య సంరక్షణ, సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారని, పత్రాలు లేని వ్యక్తుల వైద్య ఖర్చులను అమెరికా పన్ను చెల్లింపుదారులు భరించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దేశ సాంస్కృతిక మరియు భాషాపరమైన గుర్తింపును దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు.అంతేకాకుండా, అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వంటి సంస్థలపై కూడా ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వలసదారుల హక్కుల కోసం పోరాడే ఈ సంస్థను "నేరపూరితమైనది"గా పేర్కొంటూ, వ్యవస్థీకృత నేరాలను అరికట్టే ' చట్టాల కింద వారిపై చర్యలు తీసుకోవాలని సూచించడం చర్చనీయాంశమైంది. రాజ్యాంగ వ్యాఖ్యానం ప్రస్తుత ఆధునిక కాలానికి, మారుతున్న ప్రయాణ, వలస విధానాలకు అనుగుణంగా లేదని ఆయన వాదించారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న న్యాయపరమైన చర్చలు ప్రస్తుత వాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.క్లుప్తంగా చెప్పాలంటే ఈ లేఖ అమెరికాలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో వలసల అంశాన్ని మరోసారి ప్రధాన ఎజెండాగా మార్చే ప్రయత్నంగా కనిపిస్తోంది. భారతదేశం వంటి మిత్రదేశాలను ప్రస్తావిస్తూ చేసిన ఇటువంటి కఠిన వ్యాఖ్యలు దౌత్యపరమైన సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒకవైపు టెక్ రంగంలో భారతీయుల మేధోసంపత్తిని ప్రపంచం గుర్తిస్తుంటే, మరోవైపు ఇటువంటి ఆరోపణలు రావడం ప్రవాస భారతీయులలో ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలు అమెరికా అంతర్గత రాజకీయాల్లో, అంతర్జాతీయ వేదికలపై ఎటువంటి మలుపులు తిరుగుతాయో వేచి చూడాలి.

# పెట్రోల్, డీజిల్ ధరలపై రూ. 25 పెంపు వార్తలు




## కేంద్రం నుంచి పూర్తి క్లారిటీ ఇదిగో

పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా లీటరుకు 25 నుండి 28 రూపాయల వరకు పెరగనున్నాయనే వార్తలు దేశవ్యాప్తంగా సామాన్యులలో తీవ్ర ఆందోళన రేకెత్తించాయి. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల ముగింపు తర్వాత చమురు కంపెనీలు ఈ భారీ భారాన్ని వినియోగదారులపై మోపుతాయని కొన్ని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేయడంతో ఈ పుకార్లు వేగంగా వ్యాపించాయి. అయితే, ఈ పరిణామంపై కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించి స్పష్టతనిచ్చింది.ఈ తరహా ప్రచారం కేవలం తప్పుదోవ పట్టించేది మాత్రమే కాకుండా, ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు సృష్టించేందుకు ఉద్దేశించినదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ప్రస్తుతానికి ఇంధన ధరలను పెంచే ఆలోచన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని, సామాన్యుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రాధాన్యమని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితులు, ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ప్రభావితం చేస్తున్న మాట వాస్తవ మే. బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 120 డాలర్ల వరకు చేరుకోవడం వల్ల ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతోంది.అంతర్జాతీయ నివేదికల ప్రకారం ఈ కంపెనీలు ప్రస్తుత ధరల వద్ద విక్రయించడం వల్ల ప్రతి నెలా దాదాపు 27,000 కోట్ల రూపాయల వరకు అదనపు భారాన్ని భరిస్తున్నాయి. అయినప్పటికీ, భారత ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానాల వల్ల దేశీయంగా ధరలు స్థిరంగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే, భారతదేశంలో గత నాలుగేళ్లుగా ఇంధన ధరలు నియంత్రణలో ఉండటం గమనార్హం.ఈ క్లిష్ట సమయంలో వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం వంటి చర్యలను చేపట్టింది. ప్రస్తుతం పెట్రోల్ మరియు డీజిల్‌పై లీటరుకు సుమారు పది రూపాయల మేర పన్ను రాయితీ అమలులో ఉంది. అలాగే, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పుడు ఆ భారాన్ని ప్రజలపై వేయకుండా చమురు కంపెనీలే కొంతకాలం పాటు భరించేలా సమన్వయం చేసుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారిక వివరణ ప్రకారం, దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ సరఫరాకు ఎటువంటి కొరత లేదు.రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చింది. అందువల్ల ప్రజలు ఎటువంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోకుండా, పుకార్లను నమ్మవద్దని మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యత మరియు ధరల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# మీకు తెలియకుండానే జేబు ఖాళీ అవుతోందా పేమెంట్స్‌తో జాగ్రత్త

ఈ చిట్కాలు పాటించండి!ప్రస్తుత కాలంలో రూపాయి చాక్లెట్ కొన్నా, వేల రూపాయల షాపింగ్ చేసినా అందరూ వాడుతున్నది ఒక్కటే.. అదే జేబులో పర్స్ లేకపోయినా పర్వాలేదు కానీ, చేతిలో ఫోన్ ఉంటే చాలు. అయితే, ఈ సౌకర్యమే ఇప్పుడు మన బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తోంది. పెద్ద పెద్ద ఖర్చుల వల్ల కాకుండా, మనకు తెలియకుండా చేసే చిన్న చిన్న పేమెంట్స్ వల్లే నెల చివరలో అకౌంట్ ఖాళీ అవుతోంది. అది ఎలా జరుగుతుందో ఇప్పుడు వివరంగా చూద్దాం. మరిన్ని కనుగొనండి డబ్బు కనిపిస్తేనే ఖర్చు అనిపిస్తుంది! పూర్వం ఏదైనా కొనాలంటే జేబులోంచి నోట్లు తీసి లెక్కపెట్టి ఇచ్చేవాళ్లం. అప్పుడు మన కళ్ల ముందే డబ్బు తగ్గుతున్నట్లు అనిపించేది. ఆ చిన్న 'బాధ' మనల్ని అనవసర ఖర్చులు చేయకుండా ఆపేది. కానీ లో ఆ భౌతిక స్పర్శ లేదు. కేవలం ఫోన్ స్కాన్ చేయడం, పిన్ నొక్కడం.. సెకన్లలో పని అయిపోతుంది. దీనివల్ల మనం డబ్బు ఖర్చు చేస్తున్నామనే భావన మెదడుకు బలంగా చేరడం లేదు. అందుకే ఖర్చు చేయడం చాలా సులభం అయిపోయింది. చిన్న మొత్తాల మాయాజాలం మనం రూ. 40 ఇక్కడ, రూ. 80 అక్కడ, మరో రూ. 120 ఇంకోచోట.. ఇలా రోజుకు నాలుగైదు సార్లు ఖర్చు చేస్తాం. "ఇంతే కదా, దీనివల్ల ఏమవుతుంది?" అని మన మనసును మనమే సర్దిచెప్పుకుంటాం. కానీ ఈ చిన్నా చితకా ఖర్చులన్నీ కలిపితే నెల చివరలో ఒక భారీ మొత్తంగా మారుతాయి. రోజుకు రూ. 100 అదనంగా ఖర్చు చేసినా, నెలకి అది రూ. 3,000 అవుతుంది. ఈ విషయం మనం బ్యాంక్ బ్యాలెన్స్ చూసుకునే వరకు అర్థం కాదు. గుర్తుండని లావాదేవీలు పెద్ద ఖర్చులు చేస్తే మనకు గుర్తుంటాయి. కానీ పానీపూరీ తిన్నప్పుడో, టీ తాగినప్పుడో చేసే పేమెంట్స్ మనకు గుర్తుండవు. మన బ్యాంక్ స్టేట్‌మెంట్ చూస్తే వందలాది చిన్న చిన్న ఎంట్రీలు కనిపిస్తాయి. అంత డేటాను రివ్యూ చేయడం కష్టమని మనం వదిలేస్తాం. అదే మన బడ్జెట్‌కు పెద్ద దెబ్బ. మనం ఎంత ఖర్చు చేశామో, ఎంత గుర్తుందో అనే మధ్య ఉన్న గ్యాప్ లోనే మన పొదుపు అంతా కరిగిపోతోంది. నియంత్రణ ఎలా వాడటం మానేయాల్సిన అవసరం లేదు, కానీ కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుతం డిజిటల్ యుగంలో ప్రతిభకు ఎంత విలువ ఉందో, డబ్బును మేనేజ్ చేసే తెలివితేటలకు కూడా అంతే విలువ ఉంది. అందుకే యూపీఐ సౌకర్యాన్ని వాడుకోండి కానీ, దానికి బానిస అవ్వకండి. సరైన ప్లానింగ్ ఉంటేనే మీ రూపాయికి విలువ ఉంటుంది!




# బెంగళూరు ట్రాఫిక్ కష్టాలకు చెక్

## సిల్క్ బోర్డ్- రాగిగుడ్డ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి



బెంగళూరు నగరవాసులకు.. ముఖ్యంగా నిత్యం ట్రాఫిక్ నరకాన్ని అనుభవించే వాహనదారులకు భారీ ఊరటనిస్తూ సిల్క్ బోర్డ్ కారిడార్ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. నగరంలోనే అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటిగా పేరున్న ఈ మార్గంలో, అనేక ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ 'మిస్సింగ్ లింక్' అనుసంధానం కావడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. గతంలో కేవలం కొన్ని భాగాలు మాత్రమే అందుబాటులో ఉండగా, ఇప్పుడు హెచ్ఎస్ఆర్ లేఅవుట్ నుండి జయదేవ హాస్పిటల్ వరకు ఉన్న పూర్తి స్ట్రెచ్‌ను వాహనాల రాకపోకల కోసం తెరిచారు. దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ దాదాపు 80 శాతం వరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.నమ్మ మెట్రో ఎల్లో లైన్ మార్గం కింద నిర్మితమైన ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ సాంకేతికంగా ఒక అద్భుతం. ఇది ఔటర్ రింగ్ రోడ్‌లోని హెచ్ఎస్ఆర్ 5వ మెయిన్ నుండి జయనగర్ (రాగిగుడ్డ) వరకు నిరంతరాయంగా అనుసంధానమై ఉంది.ఈ ఫ్లైఓవర్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ఉపరితల రోడ్లపై ఉండే నేరుగా వెళ్లే ట్రాఫిక్‌ను ఎలివేటెడ్ లెవల్‌కు మళ్లించడం. దీనివల్ల గ్రౌండ్ లెవల్‌లో ఉండే జంక్షన్ల వద్ద ఒత్తిడి తగ్గుతుంది. వాహనదారులు ప్రధాన జంక్షన్ల వద్ద చిక్కుకుపోకుండా ఉండటానికి అన్ని కీలక ప్రాంతాల్లో ర్యాంప్‌లను నిర్మించారు, తద్వారా ఫ్లైఓవర్ మీదికి రావడం మరియు కిందకు దిగడం సులభతరమైంది.ముఖ్యంగా దీవఅస్త్రుశ్రీబతీబ సిల్క్ బోర్డ్ నుంచి జయదేవ హాస్పిటల్ మధ్య ఉండే ప్రయాణం పీక్ అవర్స్‌లో ఒక సవాలుగా ఉండేది. గంటల కొద్దీ ట్రాఫిక్‌లో వాహనాలు నిలిచిపోవడం ఇక్కడ సర్వసాధారణం. అయితే ఈ 5.5 కిలోమీటర్ల పూర్తి మార్గం అందుబాటులోకి రావడంతో, వాహనదారులకు ఎక్కడా బ్రేక్ పడకుండా ప్రయాణించే వెసులుబాటు కలిగింది.బొమ్మనహళ్లి, హెచ్ఎస్ఆర్ లేఅవుట్, మాడివాళ నుండి వచ్చే వాహనాలు ఇప్పుడు గ్రౌండ్ లెవల్ జంక్షన్ల వద్ద ఇబ్బంది పడకుండా ఈ ఎలివేటెడ్ రూట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఇటీవలే నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం కావడంతో, ఎటువంటి అంతరాయాలు లేకుండా ట్రాఫిక్ పోలీసులు పూర్తిస్థాయి అనుమతులు ఇచ్చారు.ఈ ఫ్లైఓవర్ ప్రారంభం వల్ల కేవలం స్థానిక నివాసితులకే కాకుండా, ఎలక్ట్రానిక్ సిటీ వంటి ఐటీ హబ్‌లకు వెళ్లే వారికి కూడా పెద్ద ప్రయోజనం చేకూరుతోంది. హెచ్ఎస్ఆర్ లేఅవుట్, బీటీఎం లేఅవుట్, రాగిగుడ్డ, మరియు మడివాళ మధ్య ప్రయాణించే వాహనదారులు ఇప్పుడు సిగ్నల్ ఫ్రీ అనుభూతిని పొందవచ్చు. గతంలో పాక్షికంగా ప్రారంభమైన వన్-వే మార్గం వల్ల కేవలం కొంత ఉపశమనం మాత్రమే లభించగా, ఇప్పుడు రెండు వైపులా మార్గం పూర్తి కావడంతో కనెక్టివిటీ సమస్య తీరిపోయింది. మొత్తానికి, బెంగళూరు ట్రాఫిక్ నెట్‌వర్క్‌లో ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, నగర రవాణా వ్యవస్థను ఆధునీకరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.

# భారత రక్షణ రంగంలో కీలక అడుగు

## జర్మనీతో 8 బిలియన్ డాలర్ల భారీ జలాంతర్గామి ఒప్పందం



భారత్ - జర్మనీల మధ్య రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలవుతోంది. దాదాపు 8 బిలియన్ డాలర్ల (సుమారు 66,000 కోట్ల రూపాయలు) విలువైన భారీ జలాంతర్గామి ఒప్పందం రాబోయే మూడు నెలల్లో ఖరారు కానుందని జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ బుధవారం ప్రకటించారు. జర్మనీలోని కీల్ నగరంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిపిన కీలక చర్చల అనంతరం ఈ విషయం వెల్లడైంది.ఈ ఒప్పందంలో భాగంగా అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఆరు జలాంతర్గాములను నేరుగా భారతదేశంలోనే ఉత్పత్తి చేయనున్నారు. ఇది రక్షణ చరిత్రలోనే అతిపెద్ద ఒప్పందాలలో ఒకటిగా నిలవడమే కాకుండా, జర్మనీ తన జలాంతర్గామి సాంకేతికతను యూరోపియన్ దేశం కాని ఒక దేశానికి బదిలీ చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం జర్మనీకి చెందిన 'థైసెన్‌క్రూప్ మెరైన్ సిస్టమ్స్' (ఖమీూ), భారత ప్రభుత్వ రంగ సంస్థ 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' కలిసి పని చేయనున్నాయి. తన పర్యటనలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా టీకేఎంఎస్ షిప్‌యార్డ్‌ను సందర్శించి, టైప్ 212 రకానికి చెందిన జలాంతర్గామి సామర్థ్యాలను పరిశీలించారు.ఈ చర్చలు అత్యంత సానుకూల వాతావరణంలో సాగుతున్నాయని, రాబోయే మూడు నెలల్లో అధికారికంగా సంతకాలు పూర్తవుతాయని పిస్టోరియస్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ భారతదేశంలో పర్యటించినప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఈ ప్రతిపాదన గురించి చర్చించారు. అది ఇప్పుడు తుది దశకు చేరుకుంది.కేవలం జలాంతర్గాములకే పరిమితం కాకుండా, ఇరు దేశాలు రక్షణ పారిశ్రామిక సహకార రోడ్‌మ్యాప్‌పై కూడా సంతకాలు చేశాయి. దీనివల్ల భవిష్యత్తులో సైనిక పరికరాల ఉమ్మడి అభివృద్ధి, ఉత్పత్తి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి మార్గం సుగమం కానుంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ శిక్షణలో సహకారం కోసం కూడా ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాలు ఇరు దేశాల సైనిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, ఉమ్మడి శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణంలో కొత్త అవకాశాలను కల్పిస్తాయని భారత రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.రాజ్‌నాథ్ సింగ్ తన పర్యటన గురించి స్పందిస్తూ.. జర్మనీతో రక్షణ సహకారం బలపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడంలో ఈ భాగస్వామ్యం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను పటిష్టం చేయడంలో ఈ కొత్త జలాంతర్గాములు భారత నౌకాదళానికి కొండంత అండగా నిలవనున్నాయి. ఈ ఒప్పందం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్దపీట వేయడమే కాకుండా, రక్షణ రంగంలో భారతదేశం స్వయంసమృద్ధి సాధించే దిశగా మరో అడుగు ముందుకు పడింది.

# బంగారం ధరలు నేడు భారీగా పతనం



కారణం ఏంటంటే. భారత మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఎంసీఎక్స్ వెండి ధర దాదాపు 2% పడిపోగా, ఎంసీఎక్స్ బంగారం 0.5% తగ్గింది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న అనిశ్చితి కారణంగా అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడమే ఇందుకు కారణం. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించడం వల్ల ఇంధన సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరుగుతాయనే భయాలు తీవ్రమయ్యాయి. అయితే, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని టెహ్రాన్ ఖండించింది. ఇదిలా ఉండగా, ఇరాన్ నుంచి కొత్త శాంతి ప్రతిపాదన కోసం వాషింగ్టన్ ఎదురుచూస్తున్నందున, ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందం నిరవధికంగా కొనసాగుతుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు ట్రేడింగ్ ఎకనామిక్స్ పేర్కొంది. స్పాట్ గోల్డ్ ధర 1% పడిపోయి, ఔన్సుకు వి4,700 వద్ద కదలాడుతోంది. ఇక స్పాట్ సిల్వర్ ధర 2% తగ్గి, బ్యారెల్‌కు వి76.2 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు, ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 103 మార్కును దాటింది. యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ ధర 95 డాలర్ల మార్కుకు చేరువలో ఉంది. 14 నేడు బంగారం ధరలు:అంతర్జాతీయ మార్కెట్ ఒత్తిళ్ల కారణంగా బంగారం ధరలు బలహీనంగా కొనసాగుతున్నాయి. సుమారు 1150 తగ్గి 151500 వద్ద ట్రేడవుతోంది. పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణాన్ని పెంచుతుండటంతో, వడ్డీ రేట్లు ఎక్కువ కాలం పాటు అధికంగానే ఉంటాయనే అంచనాలు పెరిగాయి. ఇది బంగారం వంటి వడ్డీ లేని ఆస్తుల ఆకర్షణను తగ్గిస్తోంది.



## డెకాయిట్ టీమ్ గుడ్ న్యూస్.. భారీగా టికెట్ ధరల తగ్గింపు

టాలీవుడ్ హీరో అడివి శేష్ హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ డెకాయిట్. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఏప్రిల్ 10న రిలీజైన ఈ మూవీ ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. మొదటిరోజు అడివి శేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసిన ఈ మూవీ.. ఇప్పటికీ వసూళ్ల పరంగా ఫర్వాలేదనిపిస్తోంది. ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహించారు. తాజాగా డెకాయిట్ మూవీ టీమ్ గుడ్ న్యూస్ చెప్పింది. సినీ ప్రియులకు ఊరట కల్పించేలా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని అడివి శేష్ ట్విటర్‌లో షేర్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టికెట్ ధరలు తగ్గించారు. ఏపీలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.70గా ధరలు నిర్ణయించారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.105, రూ.80, రూ.50గా ఖరారు చేశారు. టీజీలోని అన్ని మల్టీప్లెక్స్‌ల్లో మాత్రం రూ.150గా ఫిక్స్ చేశారు. తగ్గించిన ధరలు ఈనెల 24వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. కాగా.. గతంలో మేజర్ సినిమాకు కూడా ఇదే తరహాలో టికెట్ ధరలు తగ్గించారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో డెకాయిట్ మూవీని థియేటర్లలో చూడాలనుకున్నావారికి అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మూవీని సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు. ఈ చిత్రంలో ఠాకూర్, అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.





## నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం.. ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది. నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది. తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ప్రియాంక చోప్రా తన వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ.. ఆమెను రాఖీ వివాదంలోకి లాగడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

### 'ది రాజాసాబ్' షాక్ తర్వాత మారుతి స్పందన...

## నెగిటివిటీపై ఆసక్తికర వ్యాఖ్యలు, కొత్త సినిమాతో కంబ్యాక్‌కు రెడీ!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ది రాజా సాబ్ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదలైంది. ఫాంటసీ హారర్ కామెడీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా రిలీజ్‌కు ముందు మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ, విడుదల తర్వాత నెగిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. ప్రారంభంలో మంచి ఓపెనింగ్స్ వచ్చినా, తర్వాత కలెక్షన్లు మరింత తగ్గి చివరికి డిజాస్టర్‌గా మారింది. ఈ నేపథ్యంలో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో మారుతిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పెద్ద స్టార్ ఇచ్చిన అవకాశాన్ని సరిగ్గా వినియోగించలేదంటూ ట్రోలింగ్ చేశారు. ఈ విమర్శలతో కొంతకాలం పాటు మారుతి సోషల్ మీడియాకు దూరంగా ఉండటమే కాకుండా, బయట కూడా పెద్దగా కనిపించలేదు. అయితే తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న మారుతి ఈ నెగిటివిటీపై స్పందించారు. "మన చుట్టూ ప్రతిరోజూ నెగిటివ్ కంటెంట్, నెగిటివ్ వ్యక్తులు ఉంటారు. అలాంటి పరిస్థితుల్లో పాజిటివ్‌గా ఆలోచించడం, సమాజాన్ని మంచి దిశగా చూడటం చాలా కష్టం" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక 'ది రాజాసాబ్'తో టాప్ డైరెక్టర్ల జాబితాలోకి చేరుతారని భావించిన మారుతికి ఈ సినిమా ఫలితం పెద్ద దెబ్బే కొట్టింది. చిన్న, మధ్యస్థాయి హీరోలతో విజయాలు సాధించిన ఆయనకు ప్రభాస్‌తో పని చేసే అవకాశం ఒక పెద్ద బ్రేక్‌గా భావించారు. కానీ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో విమర్శలు పెరిగాయి. ఇదిలా ఉండగా, ఇటీవల శ్రీరామ నవమి సందర్భంగా మారుతి ఒక ప్రత్యేక పోస్ట్‌ను షేర్ చేశారు. "ప్రతి ప్రయాణం ఒక పాఠం" అంటూ ప్రారంభించిన ఆయన, తన తదుపరి సినిమా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు వెల్లడించారు. దేవుడి ఆశీస్సులతో స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నానని చెప్పారు. అలాగే తనకు ఎప్పటికప్పుడు మద్దతు ఇస్తున్న ప్రేక్షకులు, శ్రేయోభిలాషులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మారుతి షేర్ చేసిన ఫోటోలో కొత్త సినిమా స్క్రిప్ట్‌ను దేవుడి ముందు ఉంచి పూజ చేసినట్టు కనిపించడం విశేషం. దీంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరిగింది. త్వరలోనే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల... వరుస ఫ్లాప్స్‌తో కెరీర్‌పై సందిగ్ధం..!



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె... ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా... ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

## కుబేరుడితో రావణుడి యుద్ధం.. 'రామాయణం'లో నితీష్ తివారీ మాస్టర్ ప్లాన్!



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ–కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఎఫెక్ట్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.